# సంఘు కుటుంబము

## The Church Family

**వాక్యభాగము:** యాకోబు 5:13-20.

ఎ. మాట ధ్యానము: Vine's Expository Disctionary of Biblical Words నుండి.

1. 5:13

ఎ. ('afflicted'KJV), మరియు ('in trouble' NIV), "kakep-atheo" నుండి తర్జుమా చేయబడినది. ఇది రెండుమాటల పదము. "kakos," "చెడు" మరియు "pathos," "శ్రమ" ఇది "శ్రమ సంభవించు"టను సూచిస్తుంది.

బి. "అతడు ప్రార్థన చేయవలెను" ('he should pray' NIV), ('let them pray' KJV) 14వ వచనములో కూడ ప్రార్థన అను మాట ఉన్నది. రెండు ఇంగ్లీషు పదముల సముదాయమునకు ఆధారమైన గ్రీకు క్రియా పదము "proseuchomai" దేవుని ప్రార్థించుటలో ఇది అతి సాధారణముగా ఉపయోగించు మాట. దీని నామవాచకం "proseuche." దాని అర్థం దేవుని మనఃపూర్వకముగా ప్రార్థించుట.

2. వ. 13. "సంతోషము," ('merry' KJV) మరియు ('happy' NIV) ఇది "euthumeo" నుండి వచ్చినది. రెండు మాటల పదము. "ev" 'well,' మరియు "thumos" 'the soul' అనుభూతి, దృఢమైన అనుభూతి, కాబట్టి "సంతోషపరచుట."

3. 5:14. "రోగి," "astheneo" నుండి "sick" అను మాట తర్జుమా చేయబడినది. దీని అర్థం బలహీనముగా లేక దుర్బలముగా నుండుట.

4. 5:15. "ప్రార్థన" "euche," a prayer.

5. 5:16

ఎ. (ఒకరి కొరకు ఒకరు) ప్రార్థించుట "euchomai," నుండి తర్జుమా చేయబడినది. ఇది కొన్ని సార్లు "wish," "కోరిక" అని తర్జుమా చేయబడినది.

బి. (నీతిమంతుని) ప్రార్థన. గ్రీకు "deesis" నుండి ప్రార్థన అను మాట వచ్చినది. ప్రాథమికముగా దాని అర్థం "a wanting" "అక్కరయైన," 'అడుగుట,' 'బతిమాలుకొనుట,' 'మనవి చేసికొనుట.' "deesis" అవసరతను నొక్కి చెబుతుంది.

6. 5:17. "ఆసక్తితో ప్రార్థన చేయగా" "proseuche prosauxato" ఇది గ్రీకు పద సముదాయము. అక్షరార్థముగా **"అతడు ప్రార్థనతో ప్రార్థించెను."**

**బి. యాకోబు పత్రిక చదువుట:**

1. యాకోబు ఈ పత్రిక ఎందుకు వ్రాశాడో మనకు తెలుసు. అనగా మనం మన సొంత ఊహను అభివృద్ధిపరచుకొంటాము మరియు ఈ పత్రికలో ఇవ్వబడిన సమాచారముతో దానిని కాపాడుకోవాలని అనుకుంటాము. అయితే, కొంతమంది విద్యార్థులు వారి సొంత ఊహను అభివృద్ధిపరచు కొనరు. "ఊహపరమైన ఆలోచనలు" చేయుటకు కొందరు బైబిలు చదువరులు వాస్తవముగా భయపడతారు. ఒకవేళ వారి ఊహలలో వారు తప్పయి నట్లయితే, అది వారిని "అబద్ధ బోధకులను" చేస్తుందని వారు భయపడ తారు. ఈ సందర్భములో, మనలను మనం విద్యార్థులముగా ఆలోచించు కోవాలి. తరువాత, దేవుని వాక్యబోధకులగా మన పాత్రను గూర్చి సంబంధం కలిగి ఉంటాము.

యాకోబు తన సందేశమును దేవుని యొద్ద నుండి పొందాడు కాబట్టి అది సత్యము. అతడు చెప్పిన దానిని అర్థం చేసికొనుటకు ప్రయత్నించు విద్యార్థులం మనం. మన నేర్చుకొను క్రమములో ఊహను రూపొందించటం ఒక అడుగు, అయితే అది అత్యవసరమైన అడుగు. మన ఊహ తక్కువయినా లేక మొత్తానికి తప్పిపోయినా యాకోబు పత్రిక యొక్క సత్యమునకు మనమేమి హానిచేయలేము. అయినప్పటికి, మన భవిష్యత్ ధ్యానములలో మన ఊహను పరీక్షించుకొనుటకు "మనమెప్పుడూ ఇష్టం కలిగి" ఉండాలి. మనం సవరణలు చేస్తాము, అవసరమయితే "విసరి అవతల" పడేస్తాము.

సంఘములకు యాకోబు ఈ పత్రికను ఎందుకు వ్రాశాడను దానిని గూర్చి ఈ పాఠములు వ్రాసిన గ్రంథకర్త యొక్క ఊహలు క్రిందివ్వబడినవి:

ఎ. గ్రహీతలు, క్రీస్తునందు దేవుని సంఘ సభ్యులై, 20, 30 సం॥ల నుండి క్రీస్తు శరీరముగా పనిచేస్తున్నవారై యుండవచ్చును. పరిశుద్ధాత్మపూర్ణులైన మనుష్యుల ద్వారా క్రీస్తు సువార్త వారికి మౌఖికముగా బోధింపబడి ఉండవచ్చును (హెబ్రీ 2:1). యాకోబు వ్రాసే సమయానికి, సంఘములు పెద్దల అధీనములో స్వయం పాలక సంఘములుగా పనిచేస్తున్నట్లు కనిపిస్తుంది (1 తిమోతి 3:1-11; యాకోబు 5:14). పెద్దలు పరిశుద్ధాత్మ వరములను అనుభవించియుండ వచ్చును లేక అనుభవించకపోయి ఉండవచ్చును (1 కొరింథీ. 12:1-11). అపొస్తలుడు కానటువంటి యాకోబు నకు పరిశుద్ధాత్మ సహాయము ఉండి ఉండవచ్చును. మరోవిధముగా, అతడు వ్యాఖ్యానించిన అంశములు మరియు సంగతు లను గూర్చిన జ్ఞానం అతనికి దేవునియొద్ద నుండి వచ్చి ఉంటుంది.

బి. దయచేసి యాకోబు సంఘములపై అధికారము కలిగియున్నట్లు చెప్పు కొనలేదని గమనించండి. అతడు క్రొత్త వేదాంతములనో, నీతి సూత్రములనో, లేక అభ్యాసాలనో మిగుల శ్రమపడి వ్రాయలేదు. "వారికి ముందు గానే ఏమి తెలుసో" వాటిని అతడు వారికి చెప్పుకొన్నాడు. ఈ పత్రికలో ఆలోచనా సరళిని అనుసరించుట కొరకు వాటిని మనము కూడ ఎరుగ వలసిన అవసరం ఉంది.

సి. సంఘము సరిగా బోధింపబడినప్పటికి, హెబ్రీ పత్రిక గ్రహీతలలాగా వారు, క్రొత్త నిబంధన యొక్క నీతి సూత్రాలను గూర్చి "హెచ్చరింపబడ" వలసిన అవసరం ఉన్నట్లు కనిపిస్తున్నారు (హెబ్రీ. 13:22). క్రిందివ్వ బడినవి ఎక్కువమంది సభ్యులవి కాకపోయినప్పటికి, కొంతమంది యొక్క బలహీనతలు:

1). వారి ప్రవర్తనలో పొందికైన స్పష్టత కనబడునట్లు నూతన నిబంధన యొక్క జీవనియమములు వారి హృదయములలో, మనస్సులలో చెక్కబడలేదు. దేవుని పిల్లలుగా, చాలని వ్యక్తిగత గుర్తింపునకు అది వారిని నడిపించింది (1:19-25). క్రైస్తవుల అలవాట్లే వారి వ్యక్తిగత గుర్తింపునకు "అద్దాలు" (2:14-26).

2). వారు వివక్షతను అభ్యసించుచున్నారు కాబట్టి, పక్షపాతమును చూపు పాపదోషము కలిగి ఉన్నారు (1:9-11; 2:1-13).

3). వారి లోక దృక్పథాలలో సాతానురాజ్యము ద్వారా దేవుని రాజ్యము యొక్క సంస్కృతి మసకబార్చబడినది; కాబట్టి, దేవుని జ్ఞానమునకు బదులు లోక జ్ఞాన మును వాడుట ప్రారంభించినారు (1:26, 27; 3:1-18; 4:7-12).

4). దేవుని రాజ్యమును గూర్చి ప్రథమముగా వారికేమి బోధిపంబడినదో, ఆ గత పద్ధతి నుండి వారు కొట్టుకొనిపోయారు మరియు వారి నిత్యపాత్రలు వారిని వేరొక సమస్యలోనికి నడిపించాయి (1:12, 16-18; 2:5). క్రిందివ్వబడినవి యాకోబు ద్వారా గమనించబడిన కొన్ని సాధ్యమైన సమస్యలు:

ఎ. అవసరతలో ఉన్న వారి పట్ల వారి హృదయమును కఠినపరచు కొనుట (1:26; 2:16; 5:19, 20).

బి. నాయకులు, బోధకులుగా ఉండు వారిని ఎన్నుకొనుట(3:13).

సి. వారి సహజవసరతల తృప్తికొరకు దేవునిపై ఆధారపడుటలో తప్పిపోవుట (4:1-3).

డి. మానవ స్వభావ జ్ఞానం కలవారు-తమపై తాము ఆధారపడు వారు అయ్యారు (4:13-17; 5:12).

ఇ. వారు "విశ్వాస పరీక్ష"లో తప్పిపోవుట వలన కలుగు సమస్యలకు, తమ్మును తాము స్వపరీక్ష చేసికొనక ఇతరులను నిందించటం (1:13-15; 4:1, 6).

ఎఫ్. దేవుని విశ్వాసపరీక్షా అభ్యాసముల ద్వారా తగిన ఓర్పు పుట్టక పోవటం వలన, స్వయం క్రమశిక్షణ బలహీనమయినది (1:7, 19, 20; 2:22; 3:3-6; 5:7-11).

2. మనం చారిత్రక విశ్లేషణ చేసి, మన ఊహాశక్తిని అభివృద్ధి పరచుకొనిన తరువాత, మనము "సాహిత్య విశ్లేషణ" చేయుటకు సిద్ధపడతాము. సహజము గానే, యాకోబు పత్రికలో ఉన్న వాటి నుండి మనం ఊహించటం, కోరుకోవాలి మరియు దానిని కాపాడుకొను సామర్థ్యం కలిగిఉండాలి. చారిత్రక విశ్లేషణ యొక్క నాణ్యత, సాహిత్య విశ్లేషణ యొక్క నాణ్యతలను ప్రభావితం చేస్తుంది. మనమిప్పుడు మంచి భాగము కొరకు సిద్ధపడి ఉన్నాము. సాహిత్య విశ్లేష ణలో, "చెదరిపోయిన పండ్రెండు గోత్రములు" - సంఘమునకు గ్రంథకర్త ఏమి చెప్పాడో మనం దానికి సంబంధించి అక్కరగలవారమై ఉండాలి. దేవుడు వారితో మాట్లాడినది, చివరగా మనతో మాట్లాడినది వినుటకు మనం సిద్ధముగా ఉన్నాము. వారి సమస్యలను పరిష్కరించుటకు ఏర్పాటు చేసిన సూత్రములను మనం తెలిసికొనవలెను. ఈ దైవిక సూత్రములతో మనం మనసొంత సమస్యలను పరిష్కరించు కొన వచ్చును. మనం సాహిత్య విశ్లేషణ చేయక మునుపు వారి సమస్యలను, శ్రమలను అర్థం చేసికోవటం చాలా ప్రాముఖ్యమైయున్నది. అన్నీకాదు గాని, క్రొత్త నిబంధన పత్రికలు కొన్ని సమస్యలు పరిష్కరించుటకు వ్రాయబడినవి.

**ఇప్పుడు మనకు నియమింపబడిన పని కొరకు:** ఈ పత్రిక గ్రహీతలు ఆత్మీయ ముగా ఎదుగుటకు సహాయపడునట్లు దేవుడు చెప్పిన వాటిని గూర్చి మన మొక సాధారణ వాక్యము చెప్పుటయో, చిన్న పరిచ్ఛేదము (paragraph) వ్రాయుటయో చేయాలి. మనము జీవిత సూత్రముల కొరకు చూస్తున్నాము. ఈ సూత్రాలు, ఈనాడు మన జీవితములలో అదే మాదిరి బలహీనతలను, పాపములను జయించుటకు మనకు సహాయపడతాయి. ఈ పత్రికలో యాకోబు అనేక అంశములను, విషయములను పరిచయం చేయుట వలన, ఈ నియమింపబడిన పనితగినట్లుగా చేయుటకు, మొదటి భాగములోని పాఠముల న్నిటిని మనం పునర్విమర్శచేయాలి. వాస్తవానికి మన గత పాఠముల యొక్క ఉద్దేశం ఇదే. అయినప్పటికి, ఈ పత్రిక వ్రాయుటలో యాకోబు యొక్క ఉద్దేశమును గూర్చి మనం కొన్ని పరిశీలనలను చేద్దాము:

ఎ. అనేక మంది క్రైస్తవుల ముఖములో అసామాన్యమైన చిరునవ్వు తెచ్చుటకు ఈ వాక్యముతో అతడు సంభాషణను ప్రారంభించాడు, "అవును, నాకు తెలుసు, అయితే యాకోబు నిజమే బోధిస్తున్నాడు," అని ఇలాంటి నవ్వు నవ్వుతాము. "నా సహోదరులారా, మీ విశ్వాసము నకుకలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచు కొనుడి" 1:2, దీనితో అతడు ప్రారంభించినప్పుడు, వారి మరియు మన సమస్యలోనికి ప్రత్యక్షముగా వెళ్ళాడు. దేవుని యెదుట పవిత్రము, నిష్కళంకమునైన భక్తి (1:27)ని గూర్చి మనం మానవ జ్ఞానమునకు బలి అవుట వలన విశ్వాస పరీక్ష అభ్యాసములలో సంతోషము ననుభవించుటలో తప్పి పోయాము. క్రైస్తవ విశ్వాసమునకు కేంద్ర బిందువుగా అతని ద్వారా ఏర్పాటు చేయబడిన నిరీక్షణను మానమాలోచించినప్పుడు, "మహా నందము" అను అతని సందింపును మనం మంచిగా అర్థం చేసికొనవచ్చును. ఈ రెండు విషయా లను ఆలోచించండి:

1). మనము "జీవకిరీటమును" పొందుతాము (1:12). క్రీస్తు ద్వారా ఏర్పాటు చేయబడిన క్రైస్తవ మతము "క్యారెట్ అండ్ స్టిక్" (గాడిదకు క్యారెట్టు పెట్టి కర్రతో అదుపుచేస్తారు) మతము కాదు. మానవ జీవితము యొక్క ఒకే ఒక వివరణ జీవకిరీటము. దాని కన్న తక్కు వైనది ఏదైనా మరణము. క్రైస్తవులు విశ్వాసము ద్వారా కృపచేతనే మరణములో నుండి జీవము లోనికి దాటి యున్నారు; అయితే, కృప మనకు కేవలం "నీతిమంతులుగా తీర్చబడిన జీవి తాన్ని" మాత్రమే ఇస్తుంది (యోహాను 5:24; రోమా 5:18). క్రైస్తవులలో, నిత్య జీవము లాగా, జీవితము ఎలా అభివృద్ధి చెందుట ప్రారంభమవుతుంది అనేది విశ్వాసపరీక్ష (2 పేతురు 1:3-11). ఆత్మీయ ఎదుగు దలయొక్క ఫలితం సంతోషము కలిగియుండటం. మన వ్యక్తిగత శీలమును బలపరిచే ప్రయోజనకర మైన లక్ష్యాలను మనం సాధించినప్పుడు మనం సంతోషముగా ఉంటాము.

2). నిత్యత్వములో దేవుని కుమారులుగా "రాజ్యమును స్వతంత్రించు కొనుటకు" విశ్వాసములో ధనవంతులైన వారిని ఆయన ఎన్నుకొన్నాడు (ప్రకటన 21:7). యాకోబు మాట్లాడే క్రైస్తవ మతము, సొంత లాభము కొరకు దేవుని వాక్యమును కలిపి చెరిపే అనేక మంది మత వ్యాపారస్తులలాగా సిలువ వెనుక కూర్చొని తేలికగా స్వారీ చేస్తూ పరలోకమునకు వెళ్ళేది కాదు (2 కొరింథీ. 2:17).

బి. ఈ జీవితములో ఏదైనా పనిలో ప్రవేశించుటకు అర్హతపత్రం సంపాదిం చుటకు వేలపరీక్షలు అవసరమైనప్పుడు, మనం దానిని అసాధారణమనో, "తమాషా' అనో అనుకోము. కాబట్టి, అది విషమమయినది అని మనం అనుకొన్నట్లయితే, మన విశ్వాసము యొక్క కేంద్ర బిందువును మనం పరీక్షించాల్సిన అవసరం ఉంది అని యాకోబు ఈ విధానములో క్రైస్తవులకు పత్రిక వ్రాయుట ప్రారంభించేవాడు. జీవ కిరీటము పొందుట మరియు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనుటయందు మన విశ్వాసం ఉన్నప్పుడు, యేసు రాకడ కొరకు ఎదురు చూచుటలో, ఓర్పు యొక్క అభివృద్ధిలోని సంతోషము, యాకోబు హాస్య మాడినట్లు ధ్వనించక పోవచ్చును. మన ప్రస్తుత జీవితములలోని సంతోషము, మనం పరలోక ములో దాచుకొనిననిధి, అది ఓర్పు యొక్క క్రియయైయున్నది. (మత్తయి 6:20; 2 పేతురు 1:3, 4, 10-12).

3. గ్రంథకర్త యొక్కశైలిని, లేక ఆలోచనా సరళిని అనుసరించుటకు మన ప్రయత్నములో పైన చెప్పిన అభ్యాసములు సహాయపడవచ్చును. యాకోబు వ్రాసినట్లుగానే పత్రికలను చదువునట్లు మనం చూచుకొనుటకు, బైబిలు తర్జుమా యొక్క ఈ సూత్రముల పట్ల సావదానమైన ఆసక్తిని కనపబరచ వలసిన అవసరం ఉంది: మొదట, గ్రంథకర్త పత్రిక నెందుకు వ్రాశాడు. తరువాత ఆ పరిస్థితులలో అతనేమి చెప్పాడు మరియు చివరగా తరువాత ఏ ఆలోచనలకు అతడు వెళ్ళబోతున్నాడు? రెండవ సారి చెప్పినది మన పాఠములో మొదటి అభ్యాసం అవుతుంది. యాకోబు 5:13-20లో గ్రహీతలను యాకోబు ఏ ఆలోచనలకు నడిపిస్తున్నాడు? ఆయన "ఆలోచనా సరళిని" ఆలోచించుట కొరకు మనం కొన్ని ప్రశ్నలడుగవలసిన అవసరం ఉంది:

ఎ. 5:7లో యాకోబు తన పత్రిక ముగింపును ప్రారంభించాడా? లేక అతని ముగింపు 5:13లో ప్రారంభమయిందా? లేక ఒకవేళ, ఈ విషయాలకు ముందే అది ప్రారంభ మయినదా?

బి. మన వాక్యభాగములో, "ముగింపు యొక్క ప్రారంభము"ను తీర్మానించ వలసిన అవసరతకు ఒక కారణం, ఆలోచనలు లేక పరిచ్ఛేదముల యొక్క పని కలిసి ఉంది. అతని పత్రిక యొక్కఉద్దేశము కొరకు 13.వ. వచనంలో అతడింకా విషయం చెబుతున్నాడా లేక అతడు కేవలం ముగిస్తున్నాడా? మన ఊహ గ్రంథం యొక్క వ్యాఖ్యానమును ప్రభావితం చేస్తుంది. గ్రంథమును మనం వాస్తవముగా ధ్యానించుట నుండి ఒకవేళ మనం మన ఊహాశక్తిని పరిశీలించవచ్చును లేక అభివృద్ధి పరచుకొన వచ్చును.

**సి. వాక్యమును ధ్యానించుట:**

1. "makarios" అను గ్రీకు మాట తరచుగా 'blessed' అని తర్జుమా చేయబడినది అపొ. కార్య. 26:2; రోమా 14:27. 13.వ. వచనములో (NIV) లో ఈ గ్రీకు మాట "makarios" " happy" గా తర్జుమా చేయబడలేదు. అక్కడ వాడిన గ్రీకుమాట "euthu meo." అర్థం "సంతోషపరచుట" (make cheerful).
2. యాకోబు విశ్వాసము, విశ్వాసపరీక్ష, సంపూర్ణ విశ్వాసము లాంటి సంఘట నలను వ్యాఖ్యానించాడు, అప్పుడు ఈ అభ్యాసముల నుండి ఓర్పు పుడుతుంది. ఈ సంఘటనలు మరియు నిత్య సంబంధపు స్థితి/దశపై సాంఘీ కరణ లాంటి ఇతర సంఘటనలు ఆత్మీయ ఎదుగుదలలో ఓర్పు యొక్క క్రియను కలిగి ఉన్నాయి. ఈ సంఘటనలకు 13, 14 వచనాలలోని మూడు ప్రశ్నలు ఎలా సంబంధం కలిగి ఉన్నవి? ఒక వేళ యాకోబు తన పత్రికలో విషయమైన ముఖ్య భాగాన్ని ముగించి ఉంటాడు. తన పత్రికను ముగించు టకు ఉద్దేశించిన ఈ విశేషాలు సాధారణ ఆలోచనలయిఉంటాయి. కాబట్టి, ఈ అలం కారిక ప్రశ్నలను, అవి ఏమిచెప్పాలని యాకోబు ఉద్దేశించాడో అంతకంటె ఎక్కువ మనం కోరకూడదు. నా ప్రస్తుత మానసికస్థితిని ఈ మూడు వర్గాలలో ఏది సరిగా వివరిస్తుంది? అని మనలను మనం అడుగుకోవాలి. మనం నిర్ణయించుకొనిన తరువాత, మనమేమి చేయాలనేది సాధారణమైనది. యాకోబు మనకేమి చేయమని చెప్పాడో మనమది చేస్తాము. అతని పత్రికా గ్రహీతలకు అది యాకోబు యొక్క సాధారణమైన సందేశము. అయినప్పటికి, పత్రికలో పరిచయం చేయబడిన సంఘటనలకు అతడెంత దగ్గర సంబంధం కలిగి ఉన్నాడో మన మనసులు తెరచి గ్రహించాలి.
3. బాధింపబడిన, సంతోషముగా ఉన్న, రోగులైన క్రైస్తవుల కొరకు యాకోబు సరిగా ప్రతిస్పం దించాడు. దేవుని జ్ఞానం నుండి రాని ప్రత్యామ్నాయ ప్రతి స్పందనలు ఏమిటి?
4. యాకోబు ఈ పత్రిక వ్రాసే సమయానికి, అతడు మరియు అపొస్తలుడైన పేతురు పరిశుద్ధాత్మ వరాలు కలిగిన పెద్దలై ఉండవచ్చును (అపొ. కార్య. 15:6, 13; 21:18; 1 పేతురు 5:1; 1 కొరింథీ. 12:4-11).

    ఎ. మనము నేడు అనుసరించునట్లు, సంఘములో రోగుల కొరకు కొన్ని సూత్రములను ఏర్పాటు చేయుటకు యాకోబు తలపెట్టినట్టు మనమను కొనవచ్చును. పెద్దలు పిలువబడినప్పుడు వారేమి చేయాలని ఎదురు చూడబడ్డారు? సహజముగానే, వారేమి చేయగలరో అది చేస్తారు. క్రైస్తవులు ఎల్లప్పుడూ దేవుని ప్రసన్నతను ఎరిగియుంటారు, కాబట్టి, ప్రార్థనలో ఆయన సహాయాన్ని మనం వెదకాలి.

    బి. యాకోబు చెప్పిన నూనె, స్వస్థత గుణములు కలిగిన సహజనూనెయై ఉంటుందని మనమనుకొనవచ్చును. నేడు ఈ సూత్రాన్ని పెద్దలెలా అనుసరిస్తారు? విషయం అత్యవసరమైతే, పెద్దలు అత్యవసర వైద్య సిబ్బందిని పిలిపిస్తారు. లేకపోతే వారే సహోదరుడు, సహోదరిని స్వస్థపర చుట కొరకు తరువాత మంచి పని ఏదైనా చేస్తారు. ఇందు కొరకు పెద్దలు పిలువబడతారు. పెద్దలు స్వస్థపరచు శక్తి కలిగియు న్నట్లయితే, ప్రకృతిపై దేవుడిచ్చిన శక్తిని వారు వినియోగించుటలో అనుమానం కలిగి యుండకూడదని మొదటి క్రైస్తవులు కొందరు అనుకొన్నారు (1 కొరింథీ. 12:10).

    సి. 15, 16 వచనాలలో యాకోబు నీతిమంతుల ప్రార్థనను గూర్చి అను కూలత కలిగి ఉన్నాడు. 4:15లో యాకోబు ప్రకటించిన సూత్రము "ప్రభువు చిత్తమైతే," దీనిని భౌతిక స్వస్థతలకు సంబంధించి మరియు పాప క్షమాపణకు సంబంధించి కూడ అన్వయించవచ్చును (1 యోహాను 5:14).

5. 13-16 వచనముల, పరిచ్ఛేదములో (paragraph), క్రీస్తు శరీరముగా పరిపక్వత గలిగిన సంఘ పనిని మనం కలిగియున్నాము. 16. వవచనములో చెప్పబడిన సమాచారపు గుణము, సంఘ కుటుంబ సహవాస అన్యోన్య తకు అపారముగా సహాయం చేస్తుంది. (రోమా 12: 9-21). "ఒకనినొకడు హృదయపూర్వకముగాను, మిక్కుటముగాను ప్రేమిం చుడి" అని1 పేతురు 1:23 లో పేతురు చెప్పినది, క్రైస్తవులు తన సహోదరి, సహోదరులతో తమ సొంత పాపములను గూర్చి మాట్లాడనంత వరకు అది జరగదు.
6. "ఒక సారి కృప పొందితే, ఎల్లప్పుడు కృపలో ఉంటారు "అను సిద్ధాంతమును 19, 20 వచనాలు ఎలా వ్యతిరేకిస్తున్నాయి? బహుశా, ఇది తమ కొరకు శిష్యులను పోగుజేసికొను టకు అనేక మంది బోధకుల ద్వారా ఉపయోగించబడిన తప్పుడు సిద్ధాంతమని మనకు తెలుసు (రోమా 16: 17-19; 2 తిమోతి 4:3-5). యాకోబు పత్రిక యొక్క ప్రధాన గురి, గ్రహీతలైన క్రైస్తవులను ఇప్పుడు మరియు నిత్యత్వములో సాతాను బంధకముల నుండి కాపాడుట; కాబట్టి, ఈ గొప్ప పత్రిక యొక్క ముగింపుగా చివరి రెండు వచనాలు తగి యున్నవి.

**డి. ముగింపు ఆలోచనలు:**

ఈ పత్రిక మొదట " అన్యదేశములయందు చెదరియున్న పండ్రెండు గోత్రముల వారికి" సంబోధించినప్పటికి, భౌతిక ఇశ్రాయేలు ప్రయోజనం కొరకు లేక ప్రత్యేకంగా యూదా నేపద్యంగల క్రైస్తవులకు వ్రాయబడిననదను ఏ రుజువును మన వ్యాఖ్యానములో మరుగుపరచలేదు. లేక, మన చారిత్రక మరియు సాహిత్య విశ్లేషణ, గ్రహీతలు - క్రైస్తవులు కాదని సూచించలేదు. అయినప్ప

టికిని, కొంతమంది మూడవ నేలనుకలిగి ఉన్నట్లు కనిపిస్తారు ( మత్తయి 13:22; యాకోబు 5:1-6). ప్రత్యేకమైన బోధల సహాయమునకు పాతనిబంధన పాత్రల లక్షణాలు ఉపయోగించ బడ్డాయి. అబ్రాహాము, యోబు, ఏలీయాలు ప్రసిద్ధమైన పాత్రలు. యాకోబు వ్రాసే సమయానికి, అన్యుల నేపథ్యం నుండి క్రైస్తవులైన వారికి వీరి గురించి బోధింపబడి ఉంటుంది. తత్ఫలితముగా, "పండ్రెండు గోత్రములు" అని యాకోబు అనుకొన్నవారు, నిజమైన దేవుని ఇశ్రాయేలు-క్రీస్తునందు దేవుని సంఘం (రోమా 11:17; 13:21 ; గలతీ. 6:15; ఫిలిప్పీ. 3:3; 1థెస్స. 2: 13-16). "వారు ప్రవేశించునప్పుడు-విమోచకుడు సీయోనులో నుండి వచ్చి యాకోబులో నుండి భక్తి హీనతను తొలగించును; నేను వారి పాపములను పరిహరించినప్పుడు నా వలన వారికి కలుగు నిబంధన ఇదియే అని వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు" రోమా 11:26-27.

యూదులు, అన్యులలోనుండి దేవుని నూతన నిబంధనను అంగీకరించినవారు, దేవుని ఇశ్రాయేలు. వారు విశ్వాసముతో ఉన్నట్లయితే తీర్పు దినమున రక్షింపబడతారు. యాకోబు సంబోధించినవారు ఈ ప్రజలే. నేడు క్రైస్తవులు యేసు దేవుని కొరకు నిర్మించిన సంఘమును పూర్తి చేస్తున్నారు (మత్తయి 16:17-19; రోమా 16:16; 1 కొరింథీ. 1:2). దేవుని మరియు క్రీస్తు రాజ్యములోనికి మనము మార్చబడ్డాము (కొలొస్స. 1:12, 13; ఎఫెసీ. 5:5). రక్షింపబడినవారు అనగా విశ్వాసమునందు భాగ్యవంతులు మరియు దేవుని ప్రేమించువారు అదే రాజ్యాన్ని స్వతంత్రించుకొంటారు (యాకోబు 2:5).

ఈ పాఠము యొక్క ఈ వాక్యభాగములో యాకోబు ముగింపునకు వచ్చిన పద్ధతిని అభినందించుటకు మనం గుర్తించవలసిన మరొక గుర్తింపు ఉన్నది. మనము దేవుని కుటుంబము. మనము అబ్రాహాము కుటుంబమునకు చెందినవారము (హెబ్రీ 2:10-18). ఇందుకే యాకోబు తరచుగా "సహోదరులారా" అను మాటను వాడాడు. అతడు సహోదరీలారా అనుట విడిచిపెట్టలను కోలేదు ఎందుకంటే, "క్రీస్తునందు" మన ఆత్మలకు స్త్రీ, పురుష భేదం లేదు (గలతీ. 3:26-29). మన శరీరములకు స్త్రీ, పురుష భేదం ఉంది కాని మన ఆత్మలన్నీ "దేవుని పోలిక"లో ఉన్నాయి (యాకోబు 3:9). రక్షింపబడువారందరూ దేవుని నిత్యకుమారులవుతారు. మన మెదడులు కలసియున్న మన శరీరాలు యొక్క లింగము, ఈ లోకములో కాలానికి మాత్రమే సంబంధించి నది. ఈ సమయములో విశ్వాసముతో వారి పాత్రలు అంగీకరించిన క్రైస్తవ స్త్రీలకు సంబంధించి "స్త్రీ స్వాతంత్ర్యపు" సమస్యను ఇది పరిష్కరిస్తుంది.

సంఘ కుటుంబము క్రీస్తు శరీరములా పనిజేస్తుంది. ఈ పుస్తకములో తరువాత ధ్యానించబోవు భాగము 1, 2 పేతురు పత్రికలు. మూడవ భాగము 1, 2, 3 యోహాను పత్రికల ధ్యానము. ఈ ధ్యానములన్నీ, క్రీస్తు శరీరములోని సంఘ సభ్యులందరూ ఎలా పనిచేయాలను దానిని గూర్చి కొనసాగుతాయి. క్రైస్తవులు క్రీస్తు శరీరములో ఉండుటకు కారణం, మనం దేవుని కుమారులముగా వర్థిల్లుట కొరకు ఆత్మసంబంధ మైన ఆశీర్వాదములన్నింటిని దేవుడు అక్కడే ఉంచాడు (ఎఫెసీ. 1:3-14). ఈ రాజ్యము లో సభ్యత్వము కలిగిన వారందరూ క్రీస్తు రక్తము ద్వారా నిరంతరము కడుగబడుతూ ఉంటారు మరియు ఆయన ప్రాయశ్చిత్తపు బలియందలి మన విశ్వాసము నిరంతరము కొనసాగుతూ ఉంటుంది (1 యోహాను 1:7). ఇందుకే పరిశుద్ధాత్మ మనను పవిత్రము చేయు పనిని చేస్తున్నాడు(1 పేతురు 1:2; రోమా 8:5-27).

సంఘము వ్యక్తిగత సభ్యుల ద్వారా ఏర్పడినది; కాబట్టి, యేసు యొక్క రాజు మరియు ప్రధానయాజకుని పాత్ర, ప్రతి సభ్యుని మేలు మరియు అభివృద్ధి కొరకైనది (అపొ. కార్య. 5:31, 32). ప్రస్తుతం దేవునితో మన సంబంధం కుమారులు, కుమార్తెల సంబంధము (2 కొరింథీ. 6:18). ఈ సంబంధము యేసు రక్తమునందలి విశ్వాసమును కోరుతుంది ఎందుకంటే, మనము "క్రీస్తునందు" ఉన్నప్పటికి ఇంకా "ఆదామునందు" ఉన్నాము (1 కొరింథీ. 15:22). అయినప్పటికి, కుటుంబముగా దేవునితో మనకున్న విస్తృత సంబంధం వలన, మన స్థానిక సంఘములో సహోదరీ, సహోదరులైన ప్రతి సంఘ సభ్యునితో మనం కుటుంబ సంబంధం కలిగియుండవలసిన అవసరం ఉంది. అలా మానవ జాతి కొరకైన దేవుని ప్రణాళిక ఈ విధముగా పనిజేస్తుంది.

1. మన ఆత్మలు దేవుని పోలికలో రూపింపబడి దేవుని యొద్దనుండి వచ్చినవి (హెబ్రీ 12:9; యాకోబు 3:9).
2. ప్రజలందరూ సహజ కోరికలతో సృష్టింపబడ్డారు. కొన్ని మన మీ కాలములో ఈ భూమి. మీద నివసించు శరీరములకు సంబంధించినవి, కొన్ని నిత్య ఆత్మలకు సంబంధించినవి (మత్తయి 6:25-34; రోమా 2:6-10). ప్రజలందరూ పుట్టిన దగ్గర నుండి ఈ అవసరతను తృప్తిపరచుకొనుటకు చూస్తున్నారు. ఏది లేక ఎవరు మనకు తృప్తిని ఇవ్వజూపుతున్నారని ఆలోచిస్తామో వారిమీద మన విశ్వాసమును ఉంచాము మరియు ఉంచుతాము. వారి సహజ అవసరతలకు తృప్తి కలుగుతుందన్న నిరీక్షణ లేనప్పుడు ప్రజలు బాగా కలత చెందుతారు (యాకోబు 4:1-3).
3. ఈ లోకమును సృష్టింపకమునుపు ప్రజలందరూ తన పిల్లలు కావాలనేది దేవుని మరుగైన జ్ఞానము (1 కొరింథీ. 2:7; రోమా 8:28-30).
4. ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపముద్వారా మరణమును, అందరూ పాపము చేయుట వలన అందరికీ సంప్రాప్తమయింది (రోమా 5:12). మనకు మంచి చెడుల జ్ఞానముండుట వలన అది అలా జరిగినది (ఆది. 3:22).
5. ఇప్పుడు దేవుడు క్రీస్తు ద్వారా ప్రపంచమంతటికి సమాధానమును అనుగ్రహిస్తు న్నాడు (2 కొరింథీ. 5:16-21).

6. దేవుని వాక్యమునందు విశ్వాసముంచుటకు నిర్ణయించుకొనిన పరిపక్వత చెందిన ప్రజలు, క్రీస్తు శరీరములోనికి ముంచబడ (బాప్తిస్మం) వచ్చును (1 కొరింథీ. 12:12, 13). ఇది మనం నీటి బాప్తిస్మములో క్రీస్తు మరణంలోనికి ముంచబడినప్పుడు జరుగుతుంది.
7. క్రీస్తు తన సొంత రక్తముతో దేవుని కొరకు కొనిన సంఘం, క్రీస్తు శరీరమువలె, దేవుని కుటుంబమువలె పనిచేస్తుంది (అపొ. కార్య. 20:28 ; 1 కొరింథీ. 12:25-27; ఎఫెసీ. 4:14-16). దేవుని వాక్యములో చెప్పబడిన మాదిరి సంఘం ఇదే.

ప్రపంచములో వివిధ ప్రాంతాలలో కూడుకొంటున్న ఈ సంఘముకే యాకోబు, పేతురు, యోహానులు వ్రాశారు. వేరే సంఘం లేదు. ప్రతి సభ్యునిలో ఆత్మీయ ఎదుగుదలలో ఉన్న సామాన్య బలహీనతలను గూర్చి వారు సంబోధించారు. యాకోబు ద్వారా చెప్పబడిన వారి బలహీనతలలో అధికం ఒకరితో ఒకరు కలిసుండుటలో తప్పిపోవటం వలన కలిగినవే. వారు తమ సహజ అవసరతలైన భద్రత మరియు వారు సాధించిన దానిలో సాంఘిక అంగీకారం యొక్క తృప్తి కొరకు ఒకరి పై ఒకరు ఆధారపడ్డారు. సంఘ జీవితము, అన్యోన్యమైన సహవాసం ద్వారా పనిజేస్తుంది. సహజముగా, వారి లోతైన సమస్య, దేవునియందలి వారి విశ్వాసము. వారిలో దేవుడు అవసరతలను రూపించాడు, అలాగే వారి అనేక సహజ అవసరతలకు తృప్తిని పొందుటకు ఆయన సంఘమును రూపించాడు. మనలో కొందరి అవసరాలు సంఘ సభ్యత్వము ద్వారా పూర్తిగా తృప్తిపరచబడవు, అయితే, యేసు తిరిగి వచ్చి మన అవసరతలైన "మహిమ, ఘనత, సమాధానము"ను పూర్తిగా తృప్తిపరచు వరకు అలా జరుగుతుంది (రోమా 2:10).

ఈ పాఠములోని వాక్యభాగమును మనము చదివి అభినందించుటకు పైన చెప్పిన విషయాలు "విశ్వాస గవాక్షము" గా ఇవ్వబడినవి. దయచేసి యాకోబు 4:1-6లో సంఘ సంక్షోభమును గమనించండి. ఇలాంటి అనైక్యతలు సంఘ సభ్యుల మధ్య మనస్తాపమునకు కారణమవుతాయి. అది "ఒలికి పోయి" క్రీస్తు శరీరపు పనిని పాడు చేస్తుంది. సమాధానకరమైన విధముగా యాకోబు తన పత్రికను కృపతో ముగించాడు.

ప్రతి ఒక్కరూ వారి "స్వంత ప్రపంచం"లో పనిజేస్తూ ఉంటారు, కాని వారు ఒకరిపై ఒకరు ఆధారపడి జీవించు స్థితిలో కూడ జీవిస్తారు. యాకోబు "సమస్యగా" వర్గీకరించిన కొన్ని "తీర్చబడని అవసరతల"కొరకు వారు తండ్రియైన దేవుని యొక్క జ్ఞానమును, కృపను వెదకినారు. అనుమానించకుండ వారు ప్రార్థనలో దేవుని యొద్దకు వెళ్ళారు (యాకోబు 1:5-8, 17). తృప్తిపరచబడిన వారి అవసరతలతో సమస్తము చక్కగా జరుగుచున్న సమయములో వారు ఒకరితో ఒకరు "కీర్తనలతోను, సంగీతముల తోను, ఆత్మ సంబంధమైన పాటలతోను" మాట్లాడుకొన్నారు (ఎఫెసీ. 5:19). వారి స్వంత "అహంకారపు హద్దుల" నుండి వారు బయటకువచ్చారు మరియు ఆరోగ్యకర మైన సాంఘిక సంబంధాలలో ఇతరులతో కలసిపోయారు. ఆదివారం ఉదయం పది గంటలకుపాడి సంతోషించుటకు వారికి వేచి ఉండవలసిన అవసరం లేదు.

దేవుని కొరకు క్రీస్తు నిర్మించిన సంఘం పరిపక్వత చెందినందువలన, దేవుని జ్ఞానముపై ఆధారపడి నడిపించుటకు, త్రోవ చూపుటకు పెద్దలను ఉపయోగిస్తుంది; వారికి అత్యవసర భౌతిక సహాయం అవసరమైనప్పుడు సంఘ సభ్యులను పిలిపించు కొంటారు (యాకోబు 3:13; 5:14; 1 తిమోతి 3:1-11). వారి అన్ని అవసరతలలో వారి తరపున దేవుని ప్రార్థించుటకు వారు ఇతర నీతిమంతులైన సభ్యులను కూడ పిలుస్తారు. వేడుకొను ప్రార్థన మూడు భాగములుగా ఉంటుంది (యోహాను 17:3). మనమేమి కోరుతున్నామో దానిని అడుగక ముందు ఆ విషయములో మనమెక్కడున్నామో దేవునికి చెప్పాలి. తత్ఫలితముగా, మా కొరకు ప్రార్థించండి అని అడుగు క్రైస్తవుల కొరకు మన జీవితాలను "విప్పవలసిన" అవసరం ఉంది. దీనినే ప్రాథమిక సంబంధము అంటాము.

ప్రాథమిక సంబంధము లేకుండ సంఘము క్రీస్తు శరీరముగా పనిచేయలేదు. 'విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట' అను సిద్ధాంతమును అర్థంచేసికొనిన క్రైస్తవులు, ఆ సిద్ధాంతము అర్థమయిన ఇతర సంఘ సభ్యులతో, వారి పాపములను గూర్చి, అజ్ఞానమును గూర్చి మాట్లాడుటకు ఇష్టపడతారు (యాకోబు 2:23). మనము జయించుటకు ప్రయత్నిస్తున్న మన పాపములను ఒప్పుకొనినప్పుడు దేవుడు మనలను దోషులగా ఎంచడని ప్రభువు యొక్క ప్రజలకు తెలుసు. ఇది మనము ఇంకా గుర్తించని మన పాపములను కూడ కలిగి ఉంటుంది. నీతి మంతులుగా తీర్చబడటం దేవునితో సమాధానమును ఇస్తుంది మరియు ఈ సిద్ధాంతమును అంగీకరించిన ఇతర సభ్యు లతో కూడ సమాధానమునిస్తుంది (రోమా 5:1).

సంతోషము కలిగిన క్రైస్తవులు సంతోషము కనుగొనుటకు ఇతరులకు సహాయం చేయ కోరుకొంటారు మరియు ప్రపంచ సువార్తీకరణలో యేసుతో మనము చేరునట్లు అది మనలను కదిలిస్తుంది. మన భౌతిక కుటుంబ సభ్యులతో మనమెలా సంబంధం కలిగి ఉంటామో అలాగే సంఘసభ్యులతో కూడ ఉంటాము. ఈ గమనికతోనే యాకోబు తన పత్రికను ముగించాడు. కచ్చితముగా ఇది దాటిపోతున్న ఆలోచన కాదు. మన దేవుని కుటుంబమునకు మనం భాధ్యులమైయున్నాము. ఆయన మనకు ఈ గృహ నిర్వాహకత్వమును ఇచ్చియున్నాడు (యాకోబు 5:19, 20).